# రంగారాయుడు చెరువు

కథ

## డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి

**ప్రసిద్ధులైనవారు తమ మూలాలను మరిచిపోరు. ఎదిగినంత ఒదిగివుంటారు. ఆయా రంగాల్లో నిపుణత సాధించినపుడు సొంతవూరి జనులు, తనవారు గుర్తించి కీర్తిస్తే జన్మ ధన్యమయిందనుకుంటారు. బిజినెస్ మాగ్నట్‌గా ప్రసిద్ధుడైన మినరల్ వాటర్ దిగ్గజం మోహన్ తన చిన్ననాటి సహచరుల కోర్కెపై ఓ సాయంత్రం వంగవోలులో గడపాలనే నిర్ణయం అందరిని సంతోషంలో ముంచేసింది. వివిధ రంగాలలో ప్రసిద్ధులైన నలుగురూ కలుసుకొనే అవకాశం కుదిరింది.**

ఏర్పాట్లు అన్నీ ఆయనే స్పాన్సర్ చేయించాడు. ఎవ్వరూ మరచి పోలేని విధంగా ఏర్పాట్లు అందరికి గుర్తుండిపోయాయి.


సాయంత్రం అందరిని ఆహ్వానిస్తూ

"నేను మంచినీళ్ళ అప్పయ్య మనవణ్ణి" పరిచయం చేసుకున్నాడు.

** ** **

అప్పయ్య అంటే మంచినీళ్ళ అప్పయ్య. పింజబోసిన చెంగావి పంచె, మెడచుట్టూ కొల్లాయి గుడ్డతో, గుబురుగడ్డం వంగిన నడుము, బక్క పలుచన శరీరం, సొట్టలుబడ్డ బిందె భుజంమీద పెట్టుకొని తెల్లవారుఝాము నుంచి రాత్రిదాకా అదే రూపంలో కనబడుతుంటాడు రంగారాయుడు చెరువు దగ్గర. రంగారాయుడు చెరువు ఆ వూరికే గుర్తింపు తెచ్చింది.

బ్రిటీష్ పాలనలో ఉన్నతాధికారి రంగారాయుడు. వంగవోలులో నీటికరువు ఏర్పడితే ఆయన ప్రజలకు మంచినీరు చెరువు, పక్కనే వాడుకనీరు చెరువు తవ్వించారు. ఆమోదం లేకుండానే నిధులు ఖర్చుపెట్టినందున ప్రభుత్వం ఆయనను అరెస్టు చేయాలని ప్రయత్నిస్తే సమస్త ప్రజానీకం ఆయనకు బాసటగా నిలిచి అడ్డుకొంది. చారిత్రాత్మక సంఘటనగా వంగవోలు చరిత్రలో నిలిచిపోయింది. ఊరి దాహార్తిని రంగారాయుడు చెరువు తీరుస్తుంది. ఆయన పేరు చెరువుకు స్థిరమైపోయింది.



మంచినీళ్ళ అప్పయ్య ఇంటింటికి నీటిని అందించేవాడు. ముక్తి నూతలపాటి రాజమ్మ, కాట్రపాటి సుందరమ్మ, చుండి, బ్రహ్మాండం తదితరులు ఆయన పరివారంలో ఉండేవారు. అందరూ దాదాపు అప్పయ్య అడుపాజ్ఞలలో మెలిగేవారు. స్త్రీలు చెంగావి చీర, మగవారు ఎఱ్ఱపంచెలు గుర్తుగా ధరించేవారు. చెంగావి అంటే ఎర్రకలువపూల రంగు ముదురు లేత భేదం వుంటుంది. గ్లాస్కో మల్లు మీద చెంగావి రంగు అద్దేవారు చెంగావి బట్టలు ధరించడం ప్రత్యేకతను చూపేది.

మంచినీళ్ళ చెరువుకు పక్కగా వాడుక నీరు చెరువు, ఒడ్డున మర బావి, ఒకవైపు ఊరచెరువు చాకలిరేవు చెరువు, చెరువు గట్టుమీద గాంధీపార్కులో పిల్లలు ఆడుకుంటుంటారు. పొడవైన చెరువు గట్టుమీద లాయర్లు, టీచర్లు సాయంత్రం వాకింగ్‌కు వెళ్తుంటారు.

అప్పయ్య కేవలం ఇళ్ళకు మాత్రమే మంచినీరు సరఫరా చేసేవాడు. అందరిపట్ల గౌరవం, నిబద్ధత, మానవీయతతో మెసిలేవాడు. నెలవారీగా ఎంత ఇస్తే అంత తీసుకొనేవాడు ప్రాధాన్యతలను బట్టి నీరు ముందు ముందుగా అందించేవాడు. ఎవ్వరికి అసౌకర్యం కలిగించేవాడు కాదు. పట్టణంలో వాడుకనీరు చవ్వలుగా వుంటాయి. మంచినీరు రంగారాయుడు చెరువునీరే తాగాలి.

ఇళ్ళవారికి ఇబ్బంది కలుగుతుందని హోటళ్ళకు నీటిసరఫరాకు అప్పయ్య నిరాకరించేవాడు. సమయపాలన ముఖ్యంగా భావించేవాడు. కొత్తగా ఉపాధి కోసం వచ్చిన తన వూరివాడు కొండయ్యను హోటళ్ళకు నీటిసరఫరాకు పురమాయించాడు. కొండయ్యను ఉసిగొల్పి కావడి ఏర్పాటు చేయించుకున్నారు హోటళ్ళవారు. కొండయ్యలో పోటీ తత్వం ఏర్పరచారు. వాడు వేగంగా కావడి ఎక్కువసార్లు మోయడంతో వాడి భుజాలు పుండ్లయినాయి. నీళ్ళు పడుతున్నపుడు కొండయ్య భుజాలను చూసి, వాడిని ఆపి అప్పయ్య వేగంగా చెరువు గట్టుమీదకు వెళ్ళి గడ్డి చేమంతి ఆకులు కోసుకవచ్చి, అరచేతితో వేసి ఆ రసం గాయంమీద పిండి వాడి భుజాలపై వేసి కట్టుకట్టాడు అప్పయ్య. రెండు రోజులలో పూర్తిగా గాయం మానిపోయింది.

**అప్పయ్య అంటే మంచినీళ్ళ అప్పయ్య. పింజబోసిన చెంగావి పంచె, మెడచుట్టూ కొల్లాయి గుడ్డతో, గుబురుగడ్డం వంగిన నడుము, బక్క పలుచన శరీరం, సొట్టలుబడ్డ బిందె భుజంమీద పెట్టుకొని తెల్లవారుఝాము నుంచి రాత్రిదాకా అదే రూపంలో కనబడుతుంటాడు**

గురుశిష్యుల్లా మారిపోయారు.

చెరువుగట్టు మీద పెద్ద మర్రిచెట్టు చుట్టూ అరుగు వుంది. మధ్యాహ్నం వేళలో సేద తీర్చుకుంటూ కూర్చునేవారు. కష్టసుఖాలు ఒకరివి ఒకరు చెప్పుకుంటుంటారు. అందరి మాటలు సావధానంగా వినేవాడు అప్పయ్య.

"మనిషి అనుభవం కోసం కష్టాలు దుఃఖాలు వుంటాయయ్యా, ఎప్పటికి ఏది అవసరమో అవే అమరుతాయి, సుఖాలు సంపదలు అంతే!" అది ఆయన జీవన వేదాంతం.


'నియోగి చెడి నీళ్ళు, వైదీకి చెడి వంట!' అనే నానుడి అప్పయ్య జీవితానికి నిజమయింది. అప్పయ్య నాన్న పెళ్ళూరు జమిలో మంచి పదవిలో వుండేవారు సంస్థానాలు అంతరించిన దౌర్భాగ్యంతో అప్పయ్య జలయజ్ఞంలో మునిగిపోయాడు. అదే జీవన భృతి అయింది. చెరువు కట్ట కింద అవధానిగారి వేదపాఠశాల వుండేది ఉదయం అధ్యయనం పూర్తి అయ్యాక, శిఖలు ధరించిన వేదజ్ఞాన వటువులు ఆరణం పారాయణ చేస్తూ ఆటగా వచ్చి

'ఆపోవై ప్రాణః

అప్పయ్యేవ ప్రాణః' అని పారడీగా పాడేవారు. హోటళ్ళ నుంచి తెచ్చిన తినుబండారాలను కొండయ్య పిల్లలకు పంచేవాడు. పారాయణ చేస్తూ ఆనందంగా నీటిని బిందెల్లో నింపేవారు. వారికి ఆటవిడుపుగా ఉండేది.

** ** **

ఊరికి శాపం పెట్టినట్లుగా నీటి ఎద్దడి మొదలయింది.



కనకమ్మ వంగి బొక్కెన లాగబోతుంది. ఒక ఉదాటున సుడిగాలి కనకమ్మ వంటిమీద గుడ్డల్ని లేపేసింది. అసంకల్పితంగా బొక్కెన వొదిలేసి బట్టల్ని సరిచేసుకోబోయింది. బావిలోకి వొరిగింది అంతే తల మరబావి అడుగుకు గుద్దుకుంది. నీరంతా రక్తమయమయింది.

చెరువునీరు అడుగంటింది. లోతుగా దిగి నీరు తీసుకరావాలి. ఆడా మగ తేడా లేకుండా పిల్లలు సైతం నిరంతరం చెరువుకు రావటం అవసరమైంది. కరువు ఈ ఊరికే పరిమితమయింది. చుట్టుపక్కల ఊళ్ళలో ఇంత కరువు లేకపోవడం అందరికి ఆశ్చర్యం కలిగించింది.

నీటి ఎద్దడి మొదలయిన దగ్గర నుంచి అప్పయ్య ప్రాధాన్యత పెరిగింది. ఆయన కోసం అందరూ ఎదురు చూస్తుండేవారు. దాదాపు అన్ని బావులలో జల ఎండిపోయింది. రంగారాయుడు చెరువులో మాత్రమే నీటిఊట. బిందెలలో ఆ ఊటనే నింపుకొనేవారు. నీటి ప్రాధాన్యత అప్పుడు తెలిసింది. 'ఆపోవైప్రాణః'.

యింటికి వచ్చినవారిని మర్యాదకు కూడా మంచినీరు అడగటం మానేసారు. నిజంగా చెప్పాలంటే పెళ్ళికాని మగవారు ఎక్కువ అయిపోయారు. ఆడపిల్లలకు పెళ్ళి చేసి ఆ ఊరు పంపడానికి నిరాకరించేవారు తల్లిదండ్రులు. పరిస్థితి అంత దారుణంగా తయారయింది. చేటబొక్కెనలు ప్రత్యేకంగా తయారయ్యాయి. కొండవీటి చేంతాడులు అవసరమయ్యాయి. రంగారాయుడు చెరువు అడుగు బయటపడింది.


అప్పయ్య అంటే ఎక్కడలేని ఆపేక్ష అన్ని ఇళ్ళల్లో చూపించేవారు. తినుబండారాలు పోటీపడి ఇచ్చేవారు. తినమనేవారు సమయపాలన తెలిసినవాడు, పంచెలో దోపుకొని తెచ్చుకొని పరివారానికి పంచేవాడు. అప్పయ్య నీటిని మంచినీటికే వాడుకునేవారు.

పట్టణంలోని అన్ని బావులు ఎండిపోయాయి. పెద్ద బావులయిన కోదండం బావి, మరబావి అడుగంటినా కొద్దిపాటి జల వూరేది. ఆ నీటిని చేటబొక్కెనలతో తోడుకొనేవారు. రాత్రి లేదు పగలులేదు అందరిదీ నీటి ధ్యాసే!

ఇంటిల్లిపాదీ అందరూ వంతులవారీగా ఒక బిందె, ఒక గ్లాను చెరువు అడుగు భాగంలోకి వెళ్ళి గ్లాసులతో ఓడ్చి బిందెలు నింపుకొనేవారు. మట్టినిండి వుండేవి నీరు.

అక్కడ పరిచయాలు, ప్రేమలు, విరహాలు, ఛీత్కారాలు, వేధింపులు కొట్లాటలు సమ్మిళితమైన నిత్య దైనందిన దృశ్యాలు చెరువుచుట్టుపక్కల కనిపించేవి.

వాడుక నీరు చెరువు పూర్తిగా ఎండిపోయి పిల్లలకు ఆటస్థలంగా మారిపోయింది. ఒక బాచ్ నీరు నింపుకోవడం పూర్తి అయ్యేదాకా మరోబాచ్ పిల్లలు ఉప్పాట,కబాడి ఆడుకుంటుండేవారు ఆ ఎండిన చెరువులో.



అప్పట్లో తెనుగువారికి హోటల్ వ్యాపారం అలవాటు కాలేదు. నీచంగా కనబడేది. అరవలు, మళయాళీలు హోటల్ వ్యాపారం ఆకర్షణీయంగా చేసేవారు. తెలుగువారి రాజసానికి సరిపోయేట్లుగా మెలిగేవారు. అది వారికి కొంగు బంగారమయింది. వీరిని చూసి అప్పుడే నెల్లూరి రెడ్డి మిలిటరీ భోజన హోటళ్ళు ప్రారంభమయినాయి. వాటికి నీటివత్తిడి అధికమయింది.

అప్పయ్య కూతురు కనకమ్మకు కొండయ్యతో అన్యోన్యత పెరిగింది. హోటల్ నుంచి తెచ్చే తిండికి ఆకర్షితురాలైంది. సంక్లిష్ట జీవనశైలి నుంచి ఓదార్పుగా ఉండేది ఆమెకు. హోటల్ తిండి ప్రత్యేకమైన రుచి కలిగివుండేది. మంచి పౌడర్లు కునేగా మరికొళుందు సెంటువాసనలు అలవాటు చేశాడు. రెండవ ఆట సినిమాలకు వెళ్ళటం. అప్పయ్యకు చెప్పాపెట్టకుండ తిరుపతి వెళ్ళి దంపతులై తిరిగివచ్చారు. తోపులో బడి వీధిలో కాపురం పెట్టారు.

అప్పయ్య ఒంటరివాడు అయ్యాడు. తోటి పరివారం ఉద్రేకపడితే వారించాడు. కాలం మారుతోంది.

బండ్లమీద నీటి వ్యాపారం బాగా పుంజుకుంది. మనుషులే బండిని లాగుతూ పీపాలు నెట్టుకుపోతుండేవారు క్రమేణా బండ్లకు ఎద్దులను ఏర్పాటు చేసుకొన్నారు బ్రాహ్మణ కాఫీ, భోజన హోటళ్ళకు కొన్ని బండ్లు, నెల్లూరు మిలిటరీ భోజన హోటళ్ళకు కొన్ని వేరుపడ్డాయి. కొందరు బండ్లకు పెట్టుబడి పెట్టి గుత్తకు తీసుకోవడం జరిగింది. నీళ్ళతో వ్యాపారం మొదలయింది.

కొండయ్య నీటి పీపా బండ్ల యజమాని అయ్యాడు. కనకమ్మను దగ్గర తీసాక సంసారం మెరుగయింది. ఒక బిడ్డ కలిగాడు.


అప్పయ్య ఏకాకి
వంట్లో శక్తి కూడ తగ్గుతోంది
మౌనాన్ని ధరించాడు. ఉత్తమంగా ఉంది.
బయట లోకంలో చనిపోయి అంతరాత్మలో పునర్జన్మ పొందినట్లుంది. గంభీరుడైనాడు.

** ** **

నీటి ఎద్దడి భయానకమైన రూపు దాల్చింది.

కన్నయ్య మునిసిపాలిటీ చైర్మన్. కాలుగాలిన పిల్లిలా పెద్ద తలకాయ - చెరువు సుబ్రమణ్యం గారింటికి

## బాకీ



**భార్య:** ఏమండీ మనవడు మా ఇంటికెళ్తున్నాడు. మీకు ఏదైనా తీసుకురమ్మంటారా?

**భర్త:** బాకీ ఉన్న కట్నం డబ్బులు తీసుకురమ్మని చెప్పు.

## దుర్దినం

**భర్త:** ఏ దుర్దినాన నిన్ను కలిశానో, నా బతుకు ఇలా ఏడ్చింది.

**భార్య:** మీ పుట్టినరోజు నాడే కదా నన్ను తొలిసారి కలిసింది.

వెళ్ళేవాడు. అక్కడ అందరూ తలలు పట్టుకు కూర్చునేవారు. ఏదైన చేస్తారని నారప రెడ్డి గారింటికి అందరూ వెళ్లేవారు. సమాలోచనలు సలహాలు. ఒక అదృష్ట క్షణాన నారపరెడ్డి తదితరులు ఎసి సుబ్బారెడ్డి గారికి కరువు సంగతి చేర్చగలిగారు. పాదరస చైతన్యం ఆయన స్వభావం. నెల్లూరు వెళ్ళేవాడల్లా వంగవోలులో ఆగిపోయారు. పట్టణంలోని అన్ని ప్రాంతాలలోని బావులను, రంగారాయుడు చెరువును స్వయంగా తనిఖీ చేశాడు. బేజారయిపోయారు. వెంటనే ముఖ్యమంత్రి సంజీవయ్యగారితో మాట్లాడి అక్కడికక్కడే నాగార్జునసాగర్ నుంచి టాంకర్లు వచ్చే ఏర్పాటు చేయించాడు. అధి కారులు అభ్యంతరం చెప్పారు. ఆగ్రహోగ్రంతో వూగిపోయారు-"జనం చచ్చాక మీ రూల్సు ఎందుకు? ప్రాజెక్టులు ఎందుకు? తర్వాత మేమెందుకు? మీరెందుకు?"

కాలం మారుతున్నా ప్రాణికోటికి నీరే ప్రాణం, నీరే ఆహారం, నీటికి మనకు ప్రాణబంధం. నీటికి మా కుటుంబానికి అవినాభావ సంబంధం. నీటిని అందించడం పవిత్ర కార్యంగా మా తాత భావించేవారు. నేనూ అంతే. అయితే ఆయనది సేవాభావం, నాది వ్యాపారం ఫక్తు వ్యాపారం. కాలం మారింది.

అందరూ గమ్మున మిన్నకుండిపోయారు. యుద్ధ ప్రాతిపదిక చర్యలు అంటే అప్పుడే చూడాలి. మునిసిపల్ శాఖామంత్రి అంటే ఎసి సుబ్బారెడ్డిగారే!! అనిపించారు. తెల్లారేసరికి నాగార్జునసాగర్ నుంచి నీటి టాంకర్లు వచ్చాయి. పేర్నమిట్ట ఏనుగులబావి నుంచి టాంకర్లకు మంచినీరు. అదేమి ఆశ్చర్యమో! తోడేకొద్దీ నీరు వూరేది ఆ బావిలోంచి.

కమిషనర్లు ఉద్యోగులు నిద్రాహారాలు మాని ఉత్సాహంగా పని చేశారు. శాశ్వతంగా నీటికరువు లేకుండా చేయాలనే సంకల్పం అందరికి కలిగింది. నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. సమాలోచనలు, సర్వేలు ఫలించాయి. వెల్లంపల్లి గుండ్లకమ్మ నది నుంచి మంచినీటి పథకం ఖరారయ్యింది. ఆఘమేఘాల మీద పనులు జరుగుతున్నాయి. ఎసి సుబ్బారెడ్డిగారి ప్రత్యేక పర్యవేక్షణ, రాజు తలుచుకుంటే ఇక కొరవేముంది. గుండ్లకమ్మ నీరు ఒంగోలు తాకే పథకం సిద్ధమయింది.

నీటి టాంకర్లు ఇండ్లవద్దకు వచ్చేవి. నిర్ణీతకాలం వుండేది కాదు. బిందెలు క్యూలో పెట్టుకొని ఎదురుతెన్నుల చూపులు. టాంకర్లు రాగానే బిందెల యుద్ధాలు జరిగేవి. క్యూలు చెదిరిపోయేవి. కొట్లాటలు పోలీసులు జోక్యం చేసుకొనేవారు. కొట్లాటలతో నీరు నేలపాలయ్యేది. అధికారులు ఆలోచించి పెద్దటాంకర్లు తెప్పించి నీటిని బావులలోకి నింపేవారు. రేయనక పగలనక ఆ బావుల లోంచి నీరును తోడుకొనేవారు. మండువేసవి. వడగాడ్పులు మొదలయ్యాయి.

** ** **

"టాంకర్లు మరబావిలో నీరు పోసారు బావిదగ్గర జనంలేరు ఖాళీగా వుంది వదినా" అని పక్కింటావిడ కేక వేసింది.

బిడ్డకు అన్నం పెడుతున్న కనకమ్మ బిడ్డ మూతి తుడిచి "ఇప్పుడే వస్తారా కన్నా!" అని వేగంగా చేట బొక్కెన, చేంతాడు బిందె తీసుకొని పరుగెత్తింది. మరబావికి చుట్టూ పెద్ద గట్టు వుంటుంది గతంలో కమిషనర్ సత్యనారాయణ బావికి మోటర్ ఏర్పాటుచేసి నీటిని తోడి తొట్టిలోకి వచ్చేలా ఏర్పాటు చేశాడు. తొట్టిలోంచి నీరు పట్టుకొనేవారు. ఇప్పుడు ఆ గట్టుమీదకు ఎక్కి బావిలోంచి నీరు చేంతాడుతో తోడుకోవాలి.

ఈదురుగాలి ఎగిసిపడే కొలిమిసెగల్లా పడమటిగాలి, నాలిక పిడచగట్టుకపోతుంది. బావిదగ్గర పెద్దగా జనంలేరు. తెలిస్తే అందరూ గుంపుగా వస్తారు. బావిపక్కనే ఇల్లు కావడం వీలయింది. కనకమ్మ బావిగట్టు ఎక్కింది. బొక్కెన బావిలోకి వేసి రెండు చేదలు తోడుకుంది. పక్కింటావిడ కొద్దిదూరంలో నీరు బిందెలో నింపుకొని దిగబోతోంది కనకమ్మ వంగి బొక్కెన లాగబోతుంది. ఒక ఉదాటున సుడిగాలి కనకమ్మ వంటిమీద గుడ్డల్ని లేపేసింది. అసంకల్పితంగా బొక్కెన వొదిలేసి బట్టల్ని సరిచేసుకోబోయింది. బావిలోకి వొరిగింది అంతే తల మరబావి అడుగుకు గుద్దుకుంది. నీరంతా రక్తమయమయింది. జనం గుమికూడారు జలఊట పెరిగింది. నీటిమీద కనకమ్మ శరీరం తేలింది. నీరు తోడటం ఆపారు. ఊట పెరుగుతోంది.

ఆశ్చర్యం!!

మేఘాలు కమ్మాయి. దట్టంగా కమ్ముకొస్తున్నాయి 'బలిదానం' అన్నారు. 'ప్రకృతి బలికోరింది' అనుకున్నారు వర్షం... వర్షం... కుండపోతవర్షం... బావులు నిండాయి.

కనకమ్మ బిడ్డను తీసుకొని అప్పయ్య ఊరొదిలివెళ్ళాడు.

నాలుగు రోజులు ఇదే విషయం అనుకున్నారు. మరచిపోయారు గుండ్లకమ్మ పథకం పూర్తయింది. ఇంటింటికి కుళాయిలు వొచ్చాయి.

** ** **

"ఆపోవై ప్రాణః," "అన్నమాపః" కాలం మారుతున్నా ప్రాణికోటికి నీరే ప్రాణం, నీరే ఆహారం, నీటికి మనకు ప్రాణబంధం. నీటికి మా కుటుంబానికి అవినాభావ సంబంధం. నీటిని అందించడం పవిత్ర కార్యంగా మా తాత భావించేవారు. నేనూ అంతే. అయితే ఆయనది సేవాభావం, నాది వ్యాపారం ఫక్తు వ్యాపారం. కాలం మారింది. మారుతోంది ఇంకా ఇంకా ఎలా మారుతుందో ఊహించలేం!!

"నీరు అమ్మడమేందిరా" అన్నారు తాతయ్య

"కొన్న నీరే మంచినీరు తాతా" అన్నాను.

నేను మంచినీళ్ళ అప్పయ్య మనవణ్ణి. ■

## రచయితలకు సూచనలు!

* మీ రచనలను కాగితాలకు ఒకవైపున మాత్రమే రాయాలి.
* జిరాక్స్ కాపీలను పరిశీలనకు స్వీకరించలేం.
* మీ రచనతోపాటు పూర్తి అడ్రసు రాయాలి. పిన్‌కోడ్ నెంబరు తప్పనిసరిగా ఉండాలి.
* అనువాద రచనలకి మూల రచయిత అనుమతి పత్రం జతచేయాలి.
* మీ రచన ఇదివరకు ఎప్పుడూ, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదన్న హామీపత్రం జతపరచాలి.
* ప్రచురించని రచనల్ని తిరిగి పొందాలనుకునేవారు తగినంత పోస్టేజీ స్టాంపులు అంటించిన సెల్ఫ్ అడ్రసు కవరు విధిగా జతపరచాలి.
* రచనల ప్రచురణకు సంబంధించి ఫోన్‌లో ఎలాంటి సంప్రదింపులకు తావులేదు.
* ఆరోగ్యకరమయిన హాస్య, వ్యంగ్య రచనలకి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది.

మీ రచనలు పంపించవలసిన చిరునామా:

ఆదివారం వార్త,
ఎడిటర్
'వార్త' తెలుగు దినపత్రిక,
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్- 500 080